క్లుప్తంగా

సీస్ పరీక్షను సమర్థంగా నిర్వహించాలి

కంబాలచెరువు: స్టేట్‌ఎడ్యుకేషనల్ అచీవ్ మెంట్ సర్వే (సీస్) పరీక్షను నవంబర్ మూడున సమర్థంగా నిర్వహించాలని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలలో శనివారం సీస్ పరీక్షకు ఫీల్డ్ ఇన్ వెస్టిగేటర్లు (నిర్వాహకులు)గా నియమించిన బీఈడీ కళాశాల ఛాత్రోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారికి విధివిధానాలు తెలియచేశారు. పరీక్ష లక్ష్యం, ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలన్నారు. పరీక్ష అనంతరం పేకింగ్ చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యార్థి, అర్బన్ రేంజ్ ఎంఈవో 2 రమా రజని, సీఆర్పీలు పాల్గొన్నారు.

చందన నాగేశ్వర్ పరామర్శ



యర్రా పర్వతాలు కుమారుడు, కుమార్తెకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాగేశ్వర్

కడియం: మండలంలో శనివారం పలువురిని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మురమండలో ఇటీవల ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీటీసీ మంగా గంగరాజు కుమారుడు భాస్కర్‌ను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. మురమండ వీవర్స్ సొసైటీ గుమస్తా యర్రా పర్వతాలును పరామర్శించారు. పర్వతాలు భార్య ఇటీవల మృతి చెందారు. ఆయన కుమారుడు, కుమార్తెకు ఆర్థిక సాయం చేశారు.

చర్చి నిర్మాణానికి శంకుస్థాపన

వీరవరం గ్రామంలోని ఎస్సీ పేటలో బైబిల్ మిషన్ రెవరెండ్ ఏసుపాదం దంపతులు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న చర్చికి చందన నాగేశ్వర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, యర్రా సూర్యనారాయణ, అయినవిల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సూర్యకాంతం శత జయంత్యుత్సవం



సూర్యకాంతం చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న జిత్‌మోహన్‌మిత్ర తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఆంధ్రుల అభిమాన అత్తగా కీర్తి పొందిన సూర్యకాంతం శత జయంతి ఉత్సవాన్ని జిత్ మోహన్ మిత్ర కళావేదికపై శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నట గాయకుడు, ఆర్కెస్ట్రా పితామహుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శ్రీపాద మిత్ర మాట్లాడుతూ తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించి, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన నటీమణి సూర్యకాంతం అన్నారు. ఆమెతో జంధ్యాల దర్శకత్వంలో వచ్చిన హైహై నాయక చిత్రంలో నటించడం తన అదృష్టమన్నారు. డా.గిరజాల సోమరాజు, సామాజికవేత్త దేశిరెడ్డి బలరాం నాయుడు, నూజిళ్ల సూరిబాబు మాట్లాడారు. కార్యక్రమంలో ముంబైకి చెందిన విశ్రాంత మున్సిపల్ జేసీ అద్దంకి వెంకటేశ్వరరావు, బిల్డింగ్ ప్లానర్ ఎ.సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్పీ జగదీష్

కంబాలచెరువు: జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ పి.జగదీష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి సంస్కృత సాహిత్యంలో పేరు గాంచిన కవిగా గుర్తించబడ్డారని, సంస్కృత భాషలో ఇతిహాసమైన రామాయణాన్ని రచించి, ఆ భాషకు ఆదికవిగా గౌరవించబడ్డారన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు ఎస్ఆర్.రాజశేఖర్ రాజు, ఎం.రజిని, జి.వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ డి.రామవర్మ, ఆర్ఐలు శ్రీనివాస్, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం సిటీ: వాల్మీకి రామాయణం చిరస్మరణీయమైన కావ్యమని సహస్రావధాని డాక్టర్ కోట లక్ష్మీనరసింహం అన్నారు. శనివారం వాల్మీకి జయంతి సందర్భంగా ప్రసంగ తరంగిణి ఆధ్వర్యంలో సరస్వతీలో సీమకుర్తి రామరాజు స్మారక 241వ సాహిత్య ప్రసంగం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాల్మీకి కవితా సౌందర్యం, గొప్పదనాన్ని వినిపించారు. సీమకుర్తి రామరాజు కుమారుడు సత్యనారాయణ, జ్ఞానసరస్వతీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ తోట సుబ్బారావు, డాక్టర్ ప్రభల సుబ్రహ్మణ్య శర్మ, ప్రసంగ తరంగిణి కార్యదర్శి సాయిబాబు పాల్గొన్నారు.

నేనున్నానని.. ఆదుకుంటానని..

- పేదలకు సీఎం జగన్ భరోసా
- సమస్య తెలిపిన వెంటనే స్పందన
- బాధితులకు ఆర్థిక సాయం
- రూ..5.50 లక్షల మేర చెక్కుల పంపిణీ చేసిన కలెక్టర్ మాధవీలత



సీఎం జగన్‌కు వినతిపత్రాలు అందిస్తున్న రాపాక సూర్యనారాయణ, షేక్ అబ్దుల్ ఖాదర్, పెయ్యల బాబూరావు, చంద్రఫణి కుమార్, లక్ష్మీకుమారి బంధువు



కలెక్టర్ మాధవీలత నుంచి చెక్కులు అందుకుంటున్న సూర్యనారాయణ , అబ్దుల్ ఖాదర్ , బాబూరావు, చంద్రఫణి కుమార్ , లక్ష్మీకుమారి బంధువు

సీటీఆర్ఐ: పేదలకు, సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇస్తున్నారు. కష్టంతో వచ్చిన వారికి అండగా ఉండి, వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఆయన మాట ఇచ్చారంటే... వెంటనే సమస్య పరిష్కారం కావాల్సిందే. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే రోజులు కాదు నెలలు తరబడి పట్టేది. అప్పటికీ అపాయింట్‌మెంట్ దొరుకుతుందని ఆశ ఉండేది కాదు. కానీ ఇప్పుడు మనసు తెలిసిన మహారాజు సీఎం జగనన్న ప్రజలకు అతి దగ్గరగా ఉంటున్నారు. ఏదైనా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవానికి విచ్చేసినప్పుడు, ఏదైనా ప్రైవేటు పనిమీద వచ్చినా ఆయన దృష్టింతా తనతో సమస్య చెప్పుకునే వారిపైనే ఉంటోంది. కారులో వెళుతూ కూడా జనాన్ని చూసి ఆగుతున్నారు. వారి సమస్యలను ఓపికగా విని, వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు.

సమస్య విని.. తక్షణం స్పందించి..

రాజానగరం మండలం దివాన్ చెరువులో గురువారం జరిగిన ఓ వేడుకకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనను పలువురు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దీంతో ఆయన వెంటనే కలెక్టర్ మాధవీలతతో ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గురువారం సాయంత్రమే కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అర్జీదారులకు కలెక్టర్ చెక్కులను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మొత్తం ఆరుగురికి రూ.5.50 లక్షల తక్షణ ఆర్థిక సహాయం అందించామన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు చెక్కులను అందజేసినట్లు తెలిపారు.

లబ్ధిదారుల వివరాలివే..

రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరానికి చెందిన ఆర్‌జీ బాలకృష్ణ డిసెంబర్ 10 నుంచి 18 వరకూ మలేషియాలో జరిగే 75 కిలోల వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించాడు. అక్కడకు వెళ్లేందుకు ప్రయాణం, ఇతర ఖర్చుల కోసం రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం కోరాడు. స్పందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అతడికి సాయం చేశారు. రాష్ట్రం కీర్తిని ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు బాలకృష్ణకు రూ.2.50 లక్షల చెక్కు కలెక్టర్ అందజేశారు.

- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన పెయ్యాల బాబూరావు తనకు కళ్లు కనిపించడం లేదని తెలియచేశాడు. అతడికి రూ.లక్ష చెక్కు మంజూరు చేశారు.
- మలికిపురం మండలం గుడపల్లి గ్రామానికి చెందిన రాపాక వెంకట సూర్య నారాయణకు రూ.25 వేలు, పి.గన్నవరం మండలం వాడపల్లి గ్రామానికి చెందిన దాకే చంద్ర ఫణికుమార్‌కు రూ.లక్ష చెక్కు ఇచ్చారు.
- పెనుగొండ గ్రామానికి చెందిన కె.లక్ష్మీకుమారి తండ్రి అకస్మాత్తుగా మృతిచెందడంతో ఆర్థిక సాయం కోసం అర్జీ అందజేశారు. ఆమెకు రూ.50 వేలు చెక్కు, ఉద్యోగం కోసం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేశారు.
- నల్లజర్ల మండలం పోతవరానికి షేక్ అబ్దుల్ ఖాదర్ ఆర్థిక సాయం కోరగా, రూ.25 వేల చెక్కు ఇచ్చారు. ఆ గ్రామానికే చెందిన తోట ఇంద్ర కుమారి ఇంటి స్థలం పట్టా కోసం అభ్యర్థన చేయగా, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

పుస్తకావిష్కరణ

ప్రకాశం నగర్: అర్ధ శతక గ్రంథ రచయిత ఆర్.పృథ్వీ రచించిన దీర్ఘ కవితా కావ్యం 'అమ్మమ్మ గారి ఊరు' పుస్తకాన్ని శనివారం స్థానిక గౌతమీ గ్రంథాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఇంకమ్ ట్యాక్స్ ప్రధాన కమిషనర్ మేడిశెట్టి తిరుమల కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రచయిత పృథ్వీని ఘనంగా సత్కరించారు. అరిపిరాల నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సమతా సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఖాదీ మహోత్సవ్ పోటీలు

కంబాలచెరువు: ఖాదీ మహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలను శనివారం స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 19 మండలాల్లో 1, 2, 3 స్థానాలలో నిలిచిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని జిల్లా సమగ్ర శిక్షా సీఎంవో శ్రీనివాస్ తెలిపారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, జి.ప్రమీలారాణి, విజయదుర్గ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంవీఎం సుబ్రహ్మణ్యం, నాగరాజా మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ హెచ్ఎం టి.చక్రధర్, ఉపాధ్యాయులు వరహాగిరి కృష్ణమోహన్, విజయ కుమారి పాల్గొన్నారు.

నేడు వైద్యశిబిరం

రాజమహేంద్రవరం సిటీ: కేఎస్ఆర్ హాస్పిటల్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వైద్య, ఔషధ సేవాశిబిరం నిర్వహించనున్నట్లు మానవత సేవాసంస్థ రీజినల్ చైర్మన్ చింతా ప్రసాదరెడ్డి తెలిపారు. 24వ డివిజన్ కంభం సత్రంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బీపీ, షుగర్, చెవి, ముక్కు, గొంతు, దంతం, కిడ్నీ, నరాలు సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు.

బాలల హక్కులపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): బాలలకు వారి హక్కులు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో శనివారం జ్యుడీషియల్, రెవెన్యూ, చైల్డ్ వెల్ఫేర్, పోలీసు అధికారులు, జువెనైల్ జస్టిస్ బోర్డు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు, ప్యానెల్ లాయర్లకు నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్, వారి రక్షణ స్కీమ్ 2015 సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. న్యాయమూర్తి సునీత మాట్లాడుతూ పిల్లలపై అనేక అఘాయిత్యాలను జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు పిల్లలకు వివిధ చట్టాలపై, వారి హక్కులపై అవగాహన కల్పించాలన్నారు. పిల్లలతో భిక్షాటన, వెట్టిచాకిరీ, బాల్యవివాహాలు అరికట్టడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ అనాథ పిల్లలు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్ల బాధింపబడుతున్న పిల్లల సంక్షేమం వివిధ ప్రభుత్వ శాఖలపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో పర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఏ.గాయత్రీ దేవి, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ కె.విజయ కుమారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి.సూర్య ప్రభావతి, అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ కె.భాస్కరరావు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



మంత్రి ధర్మాన ప్రసాదరావుకు జ్ఞాపికను అందజేస్తున్న గిరజాల బాబు

కడియం: రాజమహేంద్రవరం విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును శనివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, బాధ్యత సేవాసంస్థ అధ్యక్షుడు గిరజాల వీర్రాజు (బాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు బాధ్యతా సేవాసంస్థ 15 వార్షికోత్సవం మెమెంటో అందజేశారు. 15 ఏళ్లగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర తెలికుల, గాండ్ల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సంకిన భవానీ ప్రియ, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏపీ పరిశ్రమల శాఖ స్టేట్ డైరెక్టర్ కానబోయిన సాగర్, గూడూరి రాధిక, పోలు విజయలక్ష్మి, అంగాడి సత్యప్రియ పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు మరిన్ని వసతులు



రైల్వేస్టేషన్‌లో పర్యటిస్తున్న జెడ్‌యూఆర్‌సీసీ సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ: రైల్వే ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని జెడ్‌యూఆర్‌సీసీ సభ్యులు పి.శ్రీనివాస ఆచార్యులు, లక్ష్మీ నారాయణ జవ్వార్ అన్నారు. వారు శనివారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో పలు విభాగాలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 4, 5 నంబర్ ప్లాట్‌ఫాంలను పరిశీలించి, 6వ ప్లాట్‌ఫాం అభివృద్ధిపై చర్చించారు. కార్యక్రమంలో స్టేషన్ సీటీఐ సుంకర చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు



సమస్యలను పరిశీలిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: శిథిలమైన డ్రైనేజీ మ్యాన్ హోల్స్ ఐరన్ గ్రిల్స్‌ను మార్చి, తక్షణం కొత్తవి ఏర్పాటు చేయాలని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సంబంధిత నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. శనివారం స్థానిక 23వ డివిజన్ ఇన్‌చార్జి వాకచర్ల కృష్ణ ఆధ్వర్యంలో పర్యటించి మౌలిక సమస్యలపై ఆరా తీశారు. గుర్తించిన సమస్యలను పరిష్కారానికి అధికారులతో మాట్లాడారు. గోదావరి గట్టున స్థానిక జీవకారుణ్య సంఘం నుంచి పెద్ద ఆంజనేయస్వామి గుడి వరకు ఉన్న డ్రైనేజీ శిథిలావస్థకు చేరుకుందని, దీని నిర్మాణానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. రంగ్రీజ్ పేట, గుండువారి వీధిలో కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని, ప్యాచ్‌వర్కులు పూర్తి చేయాలన్నారు. మెయిన్ రోడ్డును ఆనుకుని ఉన్న వీధిలో పబ్లిక్ ట్యాప్ వేయాలన్నారు. ఆయన వెంట మార్కండేయేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఇన్నమూరి దీపు, నాయకులు కాలే చిన్ని, సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

కార్టూనిస్ట్ గుత్తులకు విశిష్ట బహుమతి



శ్రీనివాసరావు



బహుమతి గెలుచుకున్న కార్టూన్

కడియం: సత్కళాభారతి 27వ వార్షికోత్సవం సందర్భంగా హాస్యానందం మాసపత్రిక సౌజన్యంతో నిర్వహించిన కార్టూన్ పోటీల్లో కడియం మండలం వేమగిరి గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ గుత్తుల శ్రీనివాసరావు విశిష్ట బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో శుక్రవారం బహుమతి ప్రదానం జరిగింది. తాగుడికి బానిసైన వ్యక్తికి భార్యా పిల్లల ఆకలి కూడా తెలియదు అనే నిజాన్ని శ్రీనివాసరావు కార్టూన్ ద్వారా చూపించారు. వృత్తి రీత్యా చదరంగం శిక్షకుడైన శ్రీనివాసరావు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక బహుమతులు అందుకున్నారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

- సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్
- 10వ డివిజన్‌లో గడపగడపకూ..



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: సమస్యలకు సత్వర పరిష్కారం చూపించేందుకు గడప గడపకూ మన కార్యక్రమం దోహదం చేస్తోందని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 10వ డివిజన్‌లో ఇన్‌చార్జి ఆరే చిన్ని ఆధ్వర్యంలో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. శిథిలమైన డ్రైనేజీలను త్వరలోనే నూతనంగా నిర్మిస్తామన్నారు. నగరంలో చాలా చోట్ల ప్రధాన డ్రైనేజీల నిర్మాణం పూర్తి కావస్తోందన్నారు. మరి కొన్ని చివరి దశలో ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ సీఎంగా జగనన్నే రావాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈసారి ఎన్నికల్లో సిటీలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గాండ్ల, తెలుకుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సంకిస భవానీ ప్రియ, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, క్లస్టర్ ప్రెసిడెంట్ పోలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్

- వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- 'వై ఏపీ నీడ్స్ జగన్' పై అవగాహన

కడియం: రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని లబ్ధిదారుల ఇంటి ముంగిటకే అందిస్తున్నారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. కడియంలోని జీఎస్ఆర్ కల్యాణ మండపంలో శనివారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' అనే విషయంపై కడియం మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కన్వీనర్లు, గృహసారథులకు సమావేశం నిర్వహించారు. భవిష్యత్తు కార్యాచరణపై అవగాహన కల్పించారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కులమతాలకు అతీతంగా నవరత్నాల పథకాలను జగన్ అందించారన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులకు ముడుపులు చెల్లిస్తేనే పథకాలు అందేవని గుర్తుచేశారు. చంద్రబాబు పాలనలో పడిన ఇబ్బందులు, అలాగే జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్న వైనాన్ని ప్రజలు బేరీజు వేసుకోవాలన్నారు. పార్టీ కేంద్ర కమిటీ పంపించిన వీడియోను ప్రదర్శించి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వివరించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, పార్టీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడాల చక్రవర్తి, మాజీ సర్పంచ్ వెలుగుబంటి వెంకటాచలం, రాష్ట్ర ఎస్సీసెల్ సెక్రటరీ బడుగు ప్రశాంత్ కుమార్, హరిచంద్ర, తోకల శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు, యర్రా సూర్యనారాయణ, సంగీత సూరిబాబు, ఎండీఎస్ బాషా, కట్ట జమీందారు, అయినవిల్లి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, తోట శ్రీనివాస్, బోడపాటి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిజం చేశారని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. శనివారం సాయంత్రం కాతేరు మల్లయ్యపేటలోని వైభవ్ ఫంక్షన్ హాల్లో ఆగ్రామంతో పాటు తొర్రేడు, కోలమూరు పంచాయతీల పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే దానిపై అవగాహన సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష శిబిరాలతో మెరుగైన వైద్యం



కడియంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



హుకుంపేట శిబిరంలో సూచనలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి

రాజమహేంద్రవరం రూరల్/కడియం: హుకుంపేట 3 గ్రామ సచివాలయంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 469 మందికి వైద్యసేవలు అందించారు. ఐదుగురిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, ధవళేశ్వరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.సుధాకర్, సచివాలయ కన్వీనర్లతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. స్పెషలిస్ట్ వైద్యులు పి.మహేష్ రెడ్డి, పి.మౌనిక తేజ, పీహెచ్‌సీ వైద్యులు జి.రోహిత, ఈ.నాగదేవి రోగులకు వైద్య సేవలు అందిచారు. శిబిరాన్ని అసిస్టెంట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్‌రెడ్డి పరిశీలించి వైద్యులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. పంచాయతీ కార్యదర్శి గుంటూరు వెంకటరావు, సచివాలయం కన్వీనర్లు రాంబాబు, చిర్రా గణేష్, బీదం రాజు, పసలపూడి శ్రీనివాసరావు, షేక్ మీరావలీ పాల్గొన్నారు.

613 మందికి వైద్యసేవలు

కడియం -3 గ్రామ సచివాలయంలో నిర్వహించిన వైద్యశిబిరంలో 613 మందికి వైద్యసేవలు అందించగా, 17 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. స్పెషలిస్టు వైద్యులు, కడియం పీహెచ్‌సీ వైద్యులు మణిజ్యోత్స్న, మౌర్య, జెస్సీసుప్రియ వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు), మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, శాఖ పట్టాభి, సర్కార్ బాషా, బాబులు తదితరులు పాల్గొన్నారు.

9,094 మందికి వైద్యసేవలు

రాజమహేంద్రవరం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా 21వ రోజు శనివారం జిల్లా వ్యాప్తంగా 19 వైద్య శిబిరాలు నిర్వహించినట్లు డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక తెలిపారు. వీటిలో 9,094 మంది రోగులు వైద్యసేవలు పొందగా, 141 మందిని మెరుగైన చికిత్స కోసం ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్ చేశామని వారు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా

మధురపూడి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల ఆరోగ్యానికి మరింత భద్రత లభించిందని ఎంపీడీఓ పీఎస్ నరేష్‌కుమార్ అన్నారు. కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. దోసకాయలపల్లి పీహెచ్‌సీ డాక్టర్ వి.కోటేశ్వరరావు, రాజమహేంద్రవరం కమలాకర్ హాస్పిటల్‌కు చెందిన కార్డియాలజిస్టు చైతన్య కిరణ్, జీఎస్ఎల్‌కు చెందిన వైద్యనిపుణులు శిబిరంలో 430 మందికి వైద్యసేవలు అందించారు. ఐసీడీఎస్ సీడీపీఓ ఝాన్సీరాణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంఈవో కుశలవ దొర, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సెక్రటరీ బత్తుల సురేష్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.